TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ శివ కుమార్ బిఎస్ | సంపుటి : 1 | సంచిక : 18 | గురువారం, జూలై 02, 2026, | పేజీలు - 4 | వెల: 5/-

### హైదరాబాద్ ట్రాఫిక్‌కు ఏఐ సిగ్నల్స్.. సీఎం రేవంత్ రెడ్డితో

## అనలాగ్ సీఈఓ కీలక భేటీ



**హైదరాబాద్, జూలై 1:** నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా అనలాగ్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలెక్స్ కిప్‌మాన్ బుధవారం ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త ప్రాజెక్టులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్మార్ట్ సొల్యూషన్స్, నెక్స్ట్ జనరేషన్ ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ప్రధానంగా చర్చలు జరిపారు. నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ అన్నింటినీ ఏఐ సాంకేతికతతో అనుసంధానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి వాహనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా గ్రీన్ కారిడార్ వ్యవస్థను ఏఐ ద్వారా నియంత్రించే విధానంపై కూడా చర్చించారు. ట్రాఫిక్‌తో పాటూ నగరంలో సెన్సర్లు, రోబోటిక్స్‌సమయాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి వాహనాలకు సాయంతో స్మార్ట్ సిటీ సేవలను విస్తరించాలని ఈ భేటీలో ప్రతిపాదనలు వచ్చాయి. నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్న తాగునీటి లీకేజీలను గుర్తించడం, అలాగే విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వంటి వాటికి కూడా ఏఐ ఆధారిత పరిష్కారాలను వాడుకోనున్నారు. ఈ సరికొత్త ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అనలాగ్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మీజుఌూ) సంస్థల మధ్య అధికారికంగా అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది. ఈ భాగస్వామ్యంతో హైదరాబాద్ నగరం మరింత ఆధునిక హంగులను సంతరించుకోనుంది.

### పెట్టుబడులకు ఏపీ బెస్ట్..

## ఏ ఇబ్బంది ఉండదు



**తిరుపతి:** పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. . తిరుపతిలో హీరో మోటార్స్ జీపీసీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హీరో సంస్థ తిరుపతికి రావడానికి తాను ప్రత్యేకంగా కృషి చేశానని, మరో రాష్ట్రానికి వెళ్లాల్సిన సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చామని చెప్పారు. రాబోయే రోజుల్లో కొత్త తరం బ్యాటరీ ఆధారిత వాహనాల తయారీ కూడా తిరు పతిలోని హీరో ప్లాంట్‌లోనే జరగ నుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ యువత ప్రతిభావం తులని, ప్రపంచ స్థాయి సాంకేతి కతను అందిపుచ్చుకునే సామర్థ్యం వారికి ఉందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగా ఇంజినీరింగ్ చదువుకున్న విద్యా ర్థులు ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చంద్రబాబు పేర్కొన్నారు. వీటి ద్వారా సుమారు 10 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఎంఓయూ కుదిరిన తర్వాత ఆ ం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని స్పష్టం చేశారు.

### తెలంగాణను అవమానిస్తే

## ఊరుకోం



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుని రాష్ట్రాన్ని ఎయిడ్స్ రోగితో, క్యాన్సర్ పేషెంట్‌తో పోల్చడం రేవంత్ రెడ్డి రాజకీయ భావ దారిద్ర్యానికి నిదర్శనం. జాక్‌పాట్ తగిలి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి.. 30 నెలల పాలన పూర్తయినా ప్రజలకు చేసిన ఒక్క మంచి పని కూడా చెప్పుకోలేకపోతున్నారు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తింటున్న పళ్లెంలోనే మన్ను పోసుకునే రకం రేవంత్ రెడ్డి అని, ముఖ్యమంత్రి విసిరిన సవాల్‌ను తాము స్వీకరి స్తున్నామని స్పష్టం చేశారు.1. కోటి ఎకరాల మాగాణం: ప్రభుత్వ అఫీషియల్ లెక్కలతో రేవంత్ 'కాకి లెక్కల'కు బ్రేక్!ముఖ్యమంత్రి లాగా లెక్కలు, పత్రాలు లేకుండా తాము మాట్లాడటం లేదని.. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఇంకా మార్కెడ్ అధికారిక గణాంకాలను కేటీఆర్ మీడియాకు ప్రదర్శిస్తూ రేవంత్ రెడ్డి ఆరోపణలను తిప్పికొట్టారు.సాగు విస్తీర్ణంలో విప్లవం: 2014-15లో తెలంగాణ ఏర్పడిన నాడు కేసీఆర్ గద్దెనెక్కినప్పుడు రాష్ట్రంలో మొత్తం సాగు విస్తీర్ణం కేవలం 26.13 లక్షల హెక్టార్లు. అదే కేసీఆర్ దిగిపోయేనాటికి 2023 నాటికి అది ఏకంగా 59.89 లక్షల హెక్టార్లకు (కోటి ఎకరాల మాగాణం) పెరిగింది.పంటల ఉత్పత్తి: కేసీఆర్ నాయకత్వంలో పంటల ఉత్పత్తి రికార్డు స్థాయిలో రెట్టింపు అయింది. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ సైతం ఒకప్పుడు 'క్యా చమత్కార్ కరే భాయ్ తుమ్ లోగ్' (ఏం చమత్కారం చేశారు (బ్రదర్) అని ఆశ్చర్యపోయేలా కేసీఆర్ తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మార్చారని గుర్తుచేశారు.

### మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా చుట్టూ బిగుస్తున్న ఉచ్చు



**అయోధ్య:** అయోధ్య రామాలయం విరాళాల స్వాహా కుంభకోణం కేసు దర్యాప్తులో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. ఈ కేసులో రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అరెస్టయిన నిందితులను విచారిస్తున్న కొద్దీ ఈ కుంభకోణంలో అనిల్ మిశ్రా కీలక సూత్రధారి అని తెలుస్తోంది. మంగళవారం నిందితుడు అవినాష్ మిశ్రాను పోలీసులు ప్రశ్నించగా అనిల్ మిశ్రా పేరు పలుమార్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. నిందితులు సీసీటీవీలను ఏమార్చి విరాళాల సొమ్మును మొదట వాష్‌రూంలో దాచిపెట్టి తమకు అనువైన సమయంలో బయటకు తరలించారని తేలింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (ూఞు) విచారణ పూర్తి చేయడానికి మరో 15 రోజుల గడువును పొడిగించారు.

### కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా

## మార్గనిర్దేశం



**హైదరాబాద్:** కమల దళపతి నితిన్ నబీన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన విజయవంతంగా ముగిసింది. కాషాయ శ్రేణుల్లో నూతనుత్తేజాన్ని నింపింది. కాంగ్రెస్ రహిత తెలంగాణ సాకారమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. 3 ముఖ్యమైన తీర్మానాలకు రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై దూకుడు పెంచేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలని పార్టీ నిర్ణయించుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాజకీయ తీర్మానంలో భాగంగా తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, శాంతిభద్రతల క్షీణత వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.రైతులకు అండగా ఉండాలి : రాబోయే రోజుల్లో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలా అనుసరించాల్సిన వ్యూహాలను ఖరారు చేస్తూ మొదటి తీర్మానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనకు ధన్యవాదాలు తెలుపుతూ రెండో తీర్మానం ప్రవేశపెట్టారు. 12 ఏళ్ల సుపరిపాలనను కొనియాడుతూ కార్యవర్గం ఘనంగా విజయోత్సవ తీర్మానం ఆమోదించింది. తెలంగాణలోని రైతులకు అండగా ఉండాలని కాషాయ పార్టీ నిర్ణయించింది.ప్రజా సమస్యలపై ఉద్యమమే : రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, రైతు భరోసా పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడం, పంట నష్టపరిహారం చెల్లింపుల్లో నిర్లక్ష్యం సాగునీటి కష్టాలపై ఈ తీర్మానంలో స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ మూడు తీర్మానాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో ఉద్ధృతమైన పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించింది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలోనూ ప్రజాసమస్యలపై ఉద్యమించాలని బీజేపీ శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర అజెండా మారుస్తా



**హైదరాబాద్:** రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు.తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. నమ్ముకోవాలని కవిత సూచించారు.


## కేసీఆర్ చేసిన అప్పులకు అసలు, మిత్తి కట్టాల్సి వస్తోంది



**హైదరాబాద్, జూలై 1:** కేసీఆర్ అప్పులకు అసలు, మిత్తి కట్టాలి.. కేటీఆర్ లాగా రేవంత్ ఖాళీగా లేరని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేటీఆర్ ప్రస్తుతం పూర్తిగా ఖాళీగా ఉన్నారని, అందుకే ఎప్పుడు పడితే అప్పుడు చర్చలకు వస్తానంటూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కానీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా వ్యవహారాలతో ఎంతో బిజీగా ఉన్నారని, కేటీఆర్ లాగా ఆయన ఖాళీగా లేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిరంతరం మేలు జరుగుతోందని, రోజూ ఎక్కడో ఒకచోట ఇళ్ల ప్రారంభోత్సవాల రిబ్బన్ కటింగ్‌లు అవుతున్నాయని పేర్కొన్నారు. చివరకు తన భార్య కూడా అధికారికంగా వెళ్లి ఆ రిబ్బన్ కట్ చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన విపరీతమైన అప్పుల వల్ల ప్రస్తుతం రాష్ట్రంపై తీవ్ర భారం పడిందని, ఇప్పుడు ఆ అప్పులకు అసలుతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని జగ్గారెడ్డి అన్నారు. ఒకపక్క ఆ అప్పులు తీరుస్తూనే, మరోపక్క కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. కేవలం 10 శాతం మందికి మాత్రమే ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, దానిని పట్టుకుని ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కేవలం రెండున్నరేళ్ల కాలంలోనే తాము ఇచ్చిన హామీల్లో 60 శాతం పూర్తి చేసి చూపామని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

### ఇంటింటి సర్వేకు స్వస్తి,

## నాయకులతో దోస్తీ



**హైదరాబాద్:** కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన ఓటరు సర్వేను కొంతమం ది అధికారులు గందర గోళంగా మార్చారు. పనిచేసేందుకు బద్ధకించిన కొందరు బూత్ లెవల్ అధికారులు(బీఎల్వోలు) ఓటరు నమోదు పత్రాలను రాజకీయపార్టీలకు అప్పగిస్తున్నారు. మరికొందరు బీఎల్వోలు రాజకీయ పార్టీల ఒత్తిడితో ఎన్యూమరేషన్ పేపర్లను కార్యకర్తలకు ఇచ్చి ఇంటికి వెళ్లిపోతున్నారు. దాంతో ఓటర్లు స్థానిక నేతల ఇళ్లు, పార్టీ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. పాటు కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, జూబ్లీహిల్స్, ముషీరాబాద్, సికింద్రాబాద్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ తదితర నియోజకవర్గాల్లో ఈ సమస్య స్పష్టంగా కనిపిస్తోంది.ఇంటింటికీ వెళ్లాల్సిందే : ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీకి ఏడు రోజుల గడువు ఉంది. రోజుకు 100 నుంచి 200 పత్రాలు పంపిణీ చేస్తే గడువు తేదీలోపు పంపిణీ పూర్తవుతుంది. ఇళ్లలో ఎవరూ లేనట్లయితే అలాంటి ఇళ్లకు రెండుమూడుసార్లు వెళ్లాలన్నది రూల్. అప్పుడూ కుదరనట్లయితే ఆ ఇంటి తలుపు లేదా కిటికీల్లోంచి ఫారాలను లోపలికి వేయాల్సి ఉంటుంది. సులభంగా పూర్తయ్యే ఈ ప్రక్రియను బీఎల్వోలు పని భారంగా భావిస్తున్నారు. ఆయా రాజకీయ పార్టీలతో చేతులు కలిపి పారదర్శకంగా, ప్రశాంతంగా జరగాల్సిన ఓటరు సర్వేను నిర్వీర్యం చేస్తున్నారు. ఈ పద్ధతితో అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోయే అవకాశం ఉంది. వారి ఓటరు గుర్తింపు కార్డులు సర్-2026 జాబితాలో ఉండవు.

TGTEL/26/A4985

ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD



# కొండకల్ ప్రభుత్వ పాఠశాలకు నందమూరి జానకిరామ్ ట్రస్ట్ భారీ కానుక



- విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్ పంపిణీ
- విద్యకు చేయూతే మా సంకల్పం: దీపిక జానకిరామ్
- కొండకల్ విద్యార్థులకు నందమూరి జానకిరామ్ ట్రస్ట్ చేయూత
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందించిన జానకిరామ్ ట్రస్ట్
- విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నందమూరి జానకిరామ్ ట్రస్ట్

**ఆదాబ్ సైబరాబాద్ చేవెళ్ల :** శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ ప్రభుత్వ పాఠశాలకు నందమూరి జానకిరామ్ ట్రస్ట్ విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటుగా విలువైన కానుక అందించింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్‌ను దీపిక జానకిరామ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దీపిక జానకిరామ్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్యే బలమైన పునాది అని, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత అందించడం నందమూరి జానకిరామ్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ట్రస్ట్ సేవలను అభినందిస్తూ, విద్యార్థులకు అందించిన స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్ వారి చదువుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నందమూరి జానకిరామ్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో భారీ అక్రమాలు సమగ్ర విచారణ జరపాలి పానుగంటి పర్వతాలు

- అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మఇండ్లుకట్టించాలి
- బుద్ధుల జంగయ్య
- ఆర్డీవో ఎస్ ఆర్ సరిత కి వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు



**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో భారీ అక్రమాలు జరిగాయని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఆరోపించారు ఈ సందర్భంగా షాద్నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందల రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య అధ్యక్షత వహించగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయని ఈ అక్రమాలు అధికారులకు రాజకీయ నాయకులకు తెలియకుండానే జరిగాయా అని ఆయన ప్రశ్నించారు గతబిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు నిర్మించడంలో కూడా అక్రమాలు జరిగాయని ప్రజలకు అందుబాటులో లేని జాగలో ఇండ్లు నిర్మించారని 10 ఏళ్ల పాలనలో ఇండ్లు పంపిణీ చేయకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారని అందుకే బీఆర్ఎస్ ను దించి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలకు నిజమైన పేదలకు ఇండ్లు పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరిపి నిజాన్ని నిగ్గుతేజాల్చిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు ఆర్డిఓ ఆఫీస్ లో కూడా రాజకీయ నాయకులు జోక్యం చేసుకుని నిరుపేదల పనులు జరగకుండా అడ్డుపడుతున్నారని మా దృష్టికి వచ్చిందని అన్ని మాకు తెలిసే జరగాలని ఆర్డీవో కార్యాలయ అధికారులకు అధికార పార్టీ నాయకులు హుకుం జారీ చేశారని ఇదెక్కడి పరిపాలన అని ఆయన ప్రశ్నించారు ప్రజా పాలన అంటే ఇదేనా అని ఆయన అన్నారు రాజకీయ నాయకుల తీరు మారకపోతే రెవెన్యూ అధికారులు ప్రజల పనులు చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుబుద్ధుల జంగయ్య మాట్లాడుతూ కొందుర్గు మండలం ఎనెగడ్డలో సర్వేనెంబర్ 237లో అప్పటి ప్రభుత్వం 2008లో ఇండ్ల పట్టాలు పంచిందని కానీ పొజిషన్ చూయించలేదని వెంటనే పొజిషన్ చూయించి అక్కడే ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన అన్నారు చౌదర్ గూడా మండల కేంద్రం లో సర్వేనెంబర్ 142లో 42 మందికి పట్టాలు తయారు చేశారు కానీ పంపిణీ చేయలేదు పొజిషన్ చూయించలేదు వెంటనే పట్టాలు పంచి పొజిషన్ చూయించి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు కేశం పేట మండలం వేములనర్వ గ్రామంలో సర్వే నెం232.234 నక్ష బాట ను అలాగే సర్వేనెం272.317 రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని చెరువును కూడాఒక ప్రైవేటు వెంచర్ భూవాక్రమణకు పాల్పడితే సోషల్ మీడియాలో పత్రికలలో వచ్చిన కూడా రాజకీయ నాయకులు రెవెన్యూ అధికారులు అంతిముట్ట నట్టు వ్యవహరించడంలో ఉద్దేశం ఏంటి సమాధానం చెప్పాలన్నారు ప్రభుత్వం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను కాపాడటానికి చేయడానికి ఆయన త్రివిధ స్థాయిలో మండిపడ్డారు రెవెన్యూ అధికారుల తీరు మారకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల ఇస్తామన్న ఎన్నికల హామిని నిలబెట్టుకుని వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన అన్నారు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందని నిజమైన పేదలు అరులైన లబ్ధిదారులు అనేక మంది ఇందిర ఇండ్లు మంజూరు కాక ఎదురుచూస్తున్న పరిస్థితు ఉందని ఆయన ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే వారందరి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి జాగ లేనివారికి 60 గజాల జాగా కేటాయించి ఇండ్లు కట్టించి వాలని ఆయన డిమాండ్ చేశారు పలు డిమాండ్లతో కూడిన విన్నది పత్రాన్ని ఆర్డిఓ సరిత గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లేడు చౌదరిగుడా సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ కొత్తూరు మండల కార్యదర్శి ఎండి షకిల్ కేశంపేట మండల కార్యదర్శి గోవిందు నాయక్ జిల్లేడు చౌదరిగుడా మండల సహాయ కార్యదర్శి ఎండి షబ్బీర్ ఫరూక్నగర్ మండల సహాయ కార్యదర్శి రమేష్ యాదవ్ సిపిఐ నాయకులు జి యాదయ్య యాదగిరి ఎల్లయ్య మైసయ్య మైబూబ్ మస్రుద్ షబ్బీర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితులు ఇందిరమ్మ ఇండ్ల బాధితులు ఇండ్ల స్థలాల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ ఎంపీడీఓ పావని మేడం గారికి శాలువాతో ఘన సత్కారం



**ఆదాబ్ సైబరాబాద్, ఉట్కూర్ :** ఈరోజు ఉట్కూర్ మండల ఎంపీడీఓ శ్రీమతి పావని మేడం గారిని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ ఆర్. నర్సిములు గారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మేడం గారికి శుభాకాంక్షలు తెలియజేసి, గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించారు. కొత్తపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ ఆర్. నర్సిములు గారు తెలిపారు.

# ఓటరు జాబితా సవరణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

- "సర్"కార్యక్రమాన్ని బిఎల్ ఏ 2 లు పూర్తి స్థాయిలో సహకరించాలి ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- "సర్ "కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పూరించి అవగాహన కల్పించిన ఎమ్మెల్యే



**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** కొందుర్గు మండల పరిధిలో టేకులపల్లి, ఉత్తరాస్ పల్లి గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాల ను పూరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, అర్హులైన ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, జితేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్ గౌడ్, అంజి రెడ్డి, సర్పంచ్లు శ్రీశైలం, అమర్నాథ్ రెడ్డి, హాకా సెంటర్ యజమాని నర్సింహా రెడ్డి, పహిల్వాన్, మంత్రి మల్లేష్ పొట్ట సత్యం, పొట్ట రామచంద్రయ్య, శివ, హమీద్, రవీందర్ రెడ్డి, బొట్టు శ్రీను ఆదిల్, శశివర్ధన్, జంగయ్య, వార్డ్ సభ్యులు, అధికారులు తహసీల్దార్ అజమ్ అలీ, ఎంపీడీఓ శ్రీరామ్, ఇంజనీరింగ్ ఆఫీసర్ మధు, జీ.పీ.ఓ లు నరేష్, శ్రీకాంత్ బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



- జూలై 2న ఉప్పల్ బాగాయత్‌లో భూ పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలి
- తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా

**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తోంది. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో జూలై 2న ఉప్పల్ బాగాయత్‌లో భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం, గృహ నిర్మాణ సదుపాయం, ప్రత్యేక సంక్షేమ పథకాలు వంటి హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలను గౌరవిస్తూ ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేసి, వారి జీవితాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. జూలై 2న ఉప్పల్ బాగాయత్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉద్యమకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, తెలంగాణ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా పిలుపునిచ్చారు

# యాదాద్రి దేవస్థానం చైర్మన్‌గా డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి

- నియామకం అభినందనీయం
- పారిశ్రామికవేత్త తొౄర విష్ణు





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వం నియమించడం హర్షణీయమని స్పెక్టరా ల్యాబ్స్ అధినేత, యువ పారిశ్రామికవేత్త తొౄర విష్ణు పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలకు సముచిత గుర్తింపు కల్పిస్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా తొౄర విష్ణు మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లా గురుకుంట గ్రామంలోని రైతు కుటుంబంలో జన్మించిన డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి కృషి, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి అంతర్జాతీయ ఫార్మా రంగంలో విశిష్ట స్థానం సంపాదించారని కొనియాడారు. వేలాది మందికి ప్రత్యక్షంగా, లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. గతంలో రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌లో డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డితో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తొౄర విష్ణు చెప్పారు. ఆయన నాయకత్వంలో యాదాద్రి దేవస్థానం మరింత అభివృద్ధి చెంది దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ఎదుగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. యాదాద్రి దేవస్థానం చైర్మన్‌గా డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు ధర్మకర్తలుగా నియమితులైన అందరికీ తొౄర విష్ణు శుభాకాంక్షలు తెలిపారు.

TGTEL/26/A4985

# షాద్ నగర్ లో ఘనంగా ప్రముఖ సామాజిక వేత్త పాతూరి వెంకటరావు జన్మ దిన వేడుకలు

- **శ్రామిక బడిలో కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిల పంపిణీ. నవోదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం**



ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ : ప్రముఖ సామాజిక వేత్త, పౌల్ట్రీ ఫార్మర్ పాతూరి వెంకట్రావు 72 వ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు పౌల్ట్రీ కార్మికుల పిల్లలకు నిర్వహిస్తున్న శ్రామిక బడి లో విద్యార్థిని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.
అనంతరం షాద్ నగర్ నవోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలానే షాద్ నగర్ లో నిర్వహిస్తున్న పేదలకు పది రూపాయల భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు పాతూరి బ్రహ్మయ్య, కొర్రపాటి మోహన్రావు, కొల్లా శివ మోహన్ రావు, బండారుపల్లి నాగేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాసరావు, కొత్త ప్రభాకర్, బండారుపల్లి వెంకటేశ్వరరావు, నందు, కృష్ణారావు, గుదే శ్రీకాంత్, బొల్లినేని కోటేశ్వరరావు, పేరం అనిల్ కుమార్, కూ కుట్లలక్ష్మీనారాయణ, కిలారు సాంబశివరావు, పాతూరి రామ సుబ్బారావు, మొక్కపాటి మల్లేశ్వరరావు, కొర్రపాటి వెంకటరావు, కిలారు రఘురాం, ఆలపాటి పూర్ణ, నువ్వుల నాగేశ్వరరావు, కూకుట్ల సత్యనారాయణ, పాతూరి సత్యనా రాయణ, పాతూరీవిద్యాసాగర్, మన్నవ సత్యనారాయణ మూర్తి, నువ్వుల నాగేశ్వరరావుమరియు సురేష్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# వాయుపుత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదానం




పార్వతీపురం మన్యం జిల్లా :జులై 01 :
కురుపాం మండల కేంద్రంలో బుధవారం వాయుపుత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి 41 మంది యువకులు రక్తదానం చేసినందుకు వాయుపుత్ర సేవా సంఘం నిర్వాహకులు బోటు అనిల్ కుమార్ యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. రక్తదాన శిబిరాన్ని కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు ప్రారంభిం చారు. అనంతరం, ప్రముఖ వ్యాపా రవేత్తలు కొత్తకోట రవీంద్ర కుమార్ , బరాటం గుంప స్వామి దీప ప్రజ్వలన చేశారు.డాక్టర్స్ డే సందర్భంగా వాయుపుత్ర సేవ సంఘ సభ్యులు డాక్టర్ సందీప్ , డాక్టర్ సునీల్ కుమార్ సేవలను గుర్తిస్తూ శాలువాతో సత్కరించి జ్ఞాపి కను అందజేశారు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ కే. సందీప్ డిప్యూటీ సివిల్ సర్జన్మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా శరీరంలో కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవ్వడంతో పాటు, శరీరం సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని రక్తదానం చేయడం మంచి అలవాటు అన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ అనిల్ కుమార్ తో పాటు పార్వతిపురం ఏరియా ఆసుపత్రి సిబ్బంది వాయుపుత్ర సేవా సంఘం సభ్యులు,గెంబలి ప్రదీప్, బరాటం కిరణ్,చదువుల రమేష్, పవన్, నారం శెట్టి హేమంత్,బోటు స్వాతి,గుడ్ల సాగర్,డోకి చిట్ రాజు,
తదితరులు పాల్గొన్నారు

# రోడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన ములుగు డీఎస్పీ నలువాల రవీందర్

ఆదాబ్ సైబరాబాద్,ములుగు : ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పస్రా సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. పస్రా సర్కిల్ పరిధిలోని పస్రా, నార్లాపూర్, తాడ్వాయి పోలీస్ స్టేషన్ల పరిధికి చెందిన మొత్తం 07 ఏడుగురు రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లను పిలిపించి వారి ప్రవర్తన, జీవన విధానం, నేరాలకు దూరంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా చటాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా జీవించాలని సూచించారు. ఎలాంటి నేరాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కుటుంబ సభ్యుల గౌరవాన్ని కాపాడుకుంటూ ఉపాధి మార్గాలను ఎంచుకొని సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు.
ములుగు జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతటి కఠిన చర్యలైనా తీసుకోవడానికి వెనకాడబోమని హేచ్చరిస్తూ ఇటువంటి కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.
ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో నార్లాపూర్ ఎస్ఐ కమలాకర్, తాడ్వాయి ఎస్ఐ జగదీష్, పస్రా ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ కళ్యాణ మండపం నిర్మాణానికి అంకురార్పణ



**-50 వేల రూపాయల విరాళం అందించిన నాగవంశం పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ అధ్యక్షులు తెలికాపు ఉమామహేశ్వరరావు**

పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూలై 1, నాగవంశం సంఘం
విజయవాడ నగరం 57వ డివిజన్ లో నాగ వంశ సంఘం కొరకు మూడు అంతస్తుల కళ్యాణ మండపం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంకల్పించారు. ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు ఎంపి కేశినేని నాని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ జిల్లాల నుండి డైరెక్టర్లు కోశాధికారి,సాలూరు ప్రాంతానికి చెందిన మన్యం జిల్లా నాగవంశం కమిటీ అధ్యక్షులు తెలి కాపు ఉమా మహేశ్వరరావు 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. వివిధ ప్రాంతాల నుండి జిల్లా డైరెక్టర్లు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి, విజయవాడ నగర పెద్దలు, నాగ వంశ పెద్దలు అధిక సంఖ్యలో హాజరై లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. విజయవాడ నగరానికి అమ్మవారి దర్శనం నిమిత్తం వేరే పనుల నిమిత్తం వెళ్లే నాగ వంశీ యులకు ఉచిత వసతి కొరకు ఈ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.
పలు జిల్లాల నుండి హాజరయ్యారు.

# గ్రామానికి ప్రైవేట్ స్కూల్ బస్సులను రానివ్వం: లింగగిరి గ్రామస్తులు

చెన్నారావుపేట, 1 జూలై గ్రామంలోని విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలనే ఉద్దేశంతో, ప్రైవేట్ పాఠశాలల బస్సులను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కలిసి అడ్డుకున్నారు. ఈ ఆసక్తికర సంఘటన చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో చోటుచేసుకుంది. బుధ వారం ఉదయం గ్రామంలోకి ప్రవేశించిన వివిధ ప్రైవేట్ పాఠ శాలల బస్సులను గ్రామ సర్పంచ్ మెడబోయిన రజత కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి నిలిపివేశారు. "మా ఊరిలోకి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావడానికి వీల్లేదు" అం టూ వారు స్పష్టం చేశారు. ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న అనంతరం, ప్రజాప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన గురించి వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు వేల రూపాయల ఫీజులు కట్టి ఆర్థికంగా ఇబ్బంది పడొద్దని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు.




# బెజ్జూర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు టీకాలు



కొమరంబీమ్ ఆసిఫాబాద్ జులై 01:
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు నిర్దేశితటీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యన్ని పరీక్షకించి తల్లి దండ్రులకు టీకాల ప్రాముఖ్యత సమయానికి టీకాలు వేయవలిసిన అవసరం పై అవగాహనకల్పించారు. ప్రభుత్వ టీకాల కార్యక్రమం లో భాగంగా అర్హులైన చిన్నారులకు టీకాలు అందచేశారు.. ఈ కార్యక్రమం లో ఆరోగ్య సిబ్బంది హెచ్ ఈఓ వెంకన్న, ఏ ఎన్ ఎం లు అంగన్వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్య ఒకరి నుండి 80 మంది విద్యార్థులు

వరంగల్ జిల్లా: 1 జూలై : వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, తిమ్మంపేట గ్రామ ప్రాథమిక పాఠశాల ఇప్పుడు చుట్టుపక్కల గ్రామాలకు ఒక ఆదర్శంగా నిలిచింది. నిర్వీర్యమవుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు గ్రామ సర్పంచ్, యువత, ఉపాధ్యాయులు చేసిన ఉమ్మడి పోరా టం విజయవంతమై, ఒక విద్యార్థి నుండి నేడు ఏకంగా 80 మం ది విద్యార్థులతో ఆ బడి కళకళలాడుతోంది.ప్రైవేట్ దోపిడీపై చైతన్యం ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తిమ్మంపేట గ్రామ సర్పంచ్ కామ్రేడ్ మోడెం శ్రీలత పాఠశాల దుస్థితిపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ పెద్దలు, స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు క్రమ ప్రజలు గత రెండు నెలలుగా గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ, ప్రభుత్వ బడిలో లభించే నాణ్యమైన విద్య, ఉచిత సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని, ఆర్థిక భారాలను వారికి కళ్లకు కట్టినట్లు చూపించారు.తమ ఊరి బడిలోనే పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సానుకూల ప్రయత్నంతో తిమ్మంపేటతో పాటు పక్క గ్రామాల నుండి కూడా తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించేందుకు ముందుకు వచ్చారు. దీనితో రికార్డు స్థాయిలో 80 మంది కొత్త విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పొందారు.
విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ, ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరత వేధించకుండా గ్రామస్తులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు. గత 15 రోజులుగా పాఠశాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నడిపించేందుకు నలుగురు ప్రైవేట్ ఉపాధ్యాయులను (విద్యా వాలంటీర్లు), ఒక ఆయాను నియ మించారు. విద్యార్థులకు దూరభారం కాకుండా ఉండేందుకు సొంతంగా ఒక ఆటో రవాణా సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఈ మహత్కార్యానికి గ్రామానికి చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవకులతో పాటు విదేశాల్లో స్థిర పడిన తిమ్మంపేట మిత్రులు తమ వంతు ఆర్థిక సాయాన్ని అం దించి అండగా నిలిచారు.వీరి ప్రత్యక్ష, పరోక్ష సహకారంతోనే పాఠశాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాలను సమకూర్చుకుంటూ విద్యాబోధనను విజయవంతంగా కొనసాగిస్తు న్నారు.ప్రస్తుతం ప్రైవేట్ టీచర్ల సహాయంతో రెగ్యులర్ డిజిటల్ తరగతులు, హోంవర్క్ పర్యవేక్షణ, ప్రత్యేక స్టడీ అవర్లు నిర్వహిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈ ప్రభుత్వ బడిని నడుపుతున్నారు.







**- కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి సదుపాయాలు కల్పించాలని డిమాండ్**

తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయులు, శాశ్వత వసతులు లేకపోవడం ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తక్షణమే ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించాలని,
విద్యార్థుల సంఖ్యకు సరిపడా
వసతులు కల్పించాలని
కోరుతున్నారు.

# వృద్ధుడిని కొట్టి హత్య యువకుడి అరెస్ట్

ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్: సంతోష్నగర్ బాలాజీనగర్లో వృద్ధుడు మడిగె దేవరాజు అలియాస్ ఉప్పరి దేవరాజు (83) దారుణ హత్యకు గురయ్యాడు. బుధవారం ఉదయం కుమారుడు ఉప్పరి ప్రభాకర్ ఇంటికి వెళ్లి చూడగా దేవరాజు రక్తపు గాయాలతో మృ తిచెంది ఉండగా, ఇంట్లోనే ఉన్న ఎడ్ల దేవ (30), సిద్ధిపేటకు చెందిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.విచారణలో వృద్ధుడు లైట్ వేయడంతో కోపోద్రిక్తుడై తలపై పలు మార్లు పిడిగుద్దులతో దాడి చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభాకర్ ఫిర్యాదు మేరకు జవహర్నగర్ పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు.



# ఇది 'జల' వరమా లేక కలవరమా జూన్‌లో నిరాశ్ట ఆశలన్నీ జులై పైనే!

**హైదరాబాద్ :** నైరుతి రుతుపవనాలు ఆలస్యం అవడంతో ఆశించినంతగా వర్షాలు కురవడం లేదు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయకట్టు రైతులను జూన్ నెల నిరాశప రిచింది. కృష్ణా, గోదావరి బేసిన్లలో ఇప్పటి వరకు కూడా ప్రవాహాలు కనిపించకపోవడం, ఆలమట్టి జలాశయంలోకి జూన్ ఆఖరు వరకు చుక్కనీరు రాకపోవడం దశాబ్దాలకాలం తర్వాత ఇప్పుడే అవడంతో ఆందోళన కలిగిస్తోంది. 2014-15 జూన్‌లో ఆలమట్టిలోకి కేవలం 0.23 టీఎంసీ మాత్రమే రాగా, 2016-17 0.69 టీఎంసీ వచ్చింది. ఈ సంవత్సరం కరవైంది. జూన్?లో ఆలమట్టిలోకి ప్రవాహం మొదలైతే జులైలో దిగువకు విడుదల చేసే అవకాశం ఉండేది. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ఆయకట్టుకు, తాగునీటి అవసరాల కు జులై నెల కీలకం రానుంది. 100 టీఎంసీలు వస్తేగానీ దిగువకు విడుదల లేదు : కృష్ణా బేసిన్‌లో ప్రధాన ప్రాజెక్టుల కింద దాదాపుగా 40 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఏడాది క్రితం జూన్? నెలఖారి నాటికి 88 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇపుడు కేవలం 21.5 టీఎంసీలు మాత్రమే ఉంది. ఆలమట్టి లోకి కనీసం 100 టీఎంసీలు వస్తేగానీ దిగువకు నీటి విడుదల ప్రారంభం కాదు. దిగువ ప్రాంతంలో ఉన్న నారాయణపూర్‌లోనూ గత ఏడాది కంటే తక్కువ నిల్వలు ఉన్నాయి.



భీమాలోనూ ప్రవాహం లేదు. తుంగభద్రలోకి ఇప్పటివరకు వచ్చింది కేవలం 0.4 టీఎంసీ మాత్రమే. ఈ ప్రాజెక్టులోకి వంద టీఎంసీలకు మించి నీరు వస్తేగానీ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోకి విడుదల చేస్తారు. జూరాలలోకి స్థానికంగా కురిసిన వర్షంతో నామమాత్రంగా నాలుగు టీఎంసీలు మాత్రమే వచ్చింది. జూరాల ఆయకట్టుతోపాటు నెట్టెంపాడు, భీమా ఆయకట్టు అవసరాలకు కూడా ఎగువ నుంచి రావాల్సిందే. శ్రీశైలం ప్రాజెక్టులో 5.2 టీఎంసీలు మాత్రమే : రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకమైన ప్రాజెక్టు శ్రీశైలం. స్థానికంగా కురిసిన వర్షాలకు ఇప్పటివరకు 5.2 టీఎంసీలు మాత్రమే వచ్చి చేరింది. గత ఏడాది ఈ ప్రాజెక్టులో ఈ సమ యానికి 152 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 42 టీఎంసీలే ఉన్నాయి. రాష్ట్రంలో కల్వకుర్తి, నాగా ర్జున సాగర్ ఎడమకాలువ, ఎలిమినేటి మాధ వరెడ్డి ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్?లో ఎస్సార్బీసీ, నాగా ర్జున సాగర్ కుడికాలువతో పాటు కృష్ణా డెల్టా అంతా శ్రీశైలంపైనే ఆధారపడి ఉంది. మిగులు జలాల ఆధారంగా నిర్మించిన హంద్రీనీవా, తెలుగుగంగ ఇలా అనేక ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు కృష్ణ నది ప్రవాహమే దిక్కు. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీలలో 450 టీఎంసీలు ఎగువ నుంచి రావాల్సిందే. తెలుగు రాష్ట్రాల్లో ఆయకట్టు ఆలమట్టి, తుంగభద్ర నుంచి రావాల్సిన ప్రవాహం ప్రత్యేకించి ఆలమట్టిపై ఎక్కువగా ఆధారపడి ఉంది. కానీ ప్రస్తుత పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గోదావరి బేసిన్‌లో పరిస్థితి ఇలా : గోదావరి బేసిన్?లో పరిస్థితి కూడా నిరాశజనకంగానే ఉంది. శ్రీరామసాగర్ లోకి జూన్ నెలలో ఒక టీఎంసీ మాత్రమే వచ్చింది. ఈ ప్రాజెక్టు కింద తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. నిజాంసాగర్?లోకి చుక్కనీరూ రాలేదు. మిడ్‌మానేరు, లోయర్?మానేరు, ఎల్లంపల్లి, కడెం అన్ని ప్రాజెక్టులలో పరిస్థితి ఇలానే ఉంది. నిరాశపరిచిన జూన్ నెల : తెలంగాణలో జూన్‌లో 385 మండలాల్లో వర్షాలు లేవు. జూన్ నెలాఖరు మంగళవారం కురిసిన వర్షం పూర్తిగా నిరాశ పరిచింది. రుతుపవనాలు 8న రాష్ట్రంలోకి ప్రవేశించాయి. తెలంగాణలో మొత్తం 131.4 మి.మీల వర్షపాతం నమోదు కావాలి. 111.6 మి.మీ నమోదైంది. ఐదు జిల్లాల్లో 50 శాతానికిపైగా లోటు ఉంది. గడిచిన ఐదారు రోజులుగా కురిసిన ఓ మోస్తరు వర్షాలతో కొన్ని జిల్లాల్లో లోటు శాతం కొంత వరకు తగ్గింది. ఖమ్మం, ములుగు, నల్గొండ, నారాయణపేట, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో మాత్రం సాధారణంగా కంటే కొంచెం ఎక్కువగా వర్షాలు పడ్డాయి.

# రైతు ఆశీర్వాద సభ కాదు.. శాపనార్థాల సభ



**నిజామాబాద్ :**

రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ( ) అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నా రు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నిం చారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్ధిదా రులకు వడ్డీతో చెల్లించాలని డిమాండ్ చేశారు.

# హైటెక్ డ్రోన్ పోలీసింగ్.. గంజాయి సేవిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా

**హైదరాబాద్, జులై 1 :** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసులు హైటెక్ డ్రోన్ పోలీసింగ్‌ను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో కట్టుది ట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. గంజాయి సేవించడం, మాదకద్రవ్యాల వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువకులు గుంపులుగా చేరి గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో పోలీసులు కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా అనుమానాస్పద ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. తాజాగా డ్రోన్ నిఘాలో భాగంగా ఓ ఆటోలో కూర్చుని గంజాయి సేవిస్తున్న కొందరు యువకులు పోలీసుల దృష్టికి వచ్చారు. డ్రోన్ ద్వారా అందిన ప్రత్యక్ష దృశ్యాలను పరిశీలించిన అధికారులు వెంటనే సంబంధిత పోలీసు బృందాలకు సమాచారం అందించారు. అలర్ట్ అయిన పోలీసులు



సంఘటనా స్థలానికి చేరుకుని గంజాయి సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. సాధారణంగా గుర్తించడం కష్టమయ్యే ప్రాంతాల్లో కూడా డ్రోన్ గస్తీ వల్ల నిఘా సాధ్యమవుతోందని అధికారులు చెబుతు న్నారు. చెరువులు, పార్కులు, ఖాళీ ప్రదేశాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తు న్నారు. మాద కద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన మల్కాజిగిరి పోలీసులు, డ్రోన్ టెక్నాలజీని సమర్థ వంతంగా వినియోగిస్తూ నేర చర్యలను మరింత బలోపేతం చేస్తున్నారు.

# కష్టపడితే తెలంగాణలో అధికారం మనదే

**హైదరాబాద్ :** కమల దళపతి నితిన్ నబీన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన విజయవంతంగా ముగిసింది. కాషా య శ్రేణుల్లో నూతనుత్తేజాన్ని నింపింది. కాంగ్రె స్ రహిత తెలంగాణ సాకారమే లక్ష్యంగా పనిచే యాలని శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపుని చ్చారు. 3 ముఖ్యమైన తీర్మానాలకు రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై దూకుడు పెంచేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలను అడుగడు గునా నిలదీయాలని పార్టీ నిర్ణయించుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాజకీయ తీర్మానంలో భాగంగా తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, శాంతిభద్రతల క్షీణత వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించా రు. రైతులకు అండగా ఉండాలి : రాబోయే రోజుల్లో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలా అనుసరించాల్సిన వ్యూహాలను ఖరారు చేస్తూ మొదటి తీర్మానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనకు ధన్యవాదాలు తెలుపుతూ రెండో తీర్మానం ప్రవేశపెట్టారు. 12



ఏళ్ల సుపరిపాలనను కొనియాడుతూ కార్యవర్గం ఘనంగా విజయోత్సవ తీర్మానం ఆమోదించిం ది. తెలంగాణలోని రైతులకు అండగా ఉం డాలని కాషాయ పార్టీ నిర్ణయించింది. ప్రజా సమస్యలపై ఉద్యమమే : రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, రైతు భరోసా పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడం, పంట నష్టపరిహారం చెల్లింపు ల్లో నిర్లక్ష్యం సాగునీటి కష్టాలపై ఈ తీర్మానంలో స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ మూడు తీర్మానాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో ఉద్ధృతమైన పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించింది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలోనూ ప్రజాసమస్యలపై ఉద్యమించాల ని బీజేపీ శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపుని చ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి : జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి మూడు కార్పొరేషన్లతో పాటు వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ నిర్ణయించింది. కరీంనగర్ కార్పొరేషన్‌ను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడాన్ని స్ఫూర్తిగా తీసుకో వాలని స్పష్టం చేసింది. తెలంగాణలో కష్టపడి పోరాడితే అధికారంలోకి రావడం తథ్యమని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది. నితిన్ నబీన్ సైతం ఆర్ఎస్ఎస్ పరివార్ క్షేత్రాల ప్రతినిధు లతో నగరంలోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాల యం కేశవ నిలయంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. తెలంగాణలో బీజేపీ ఆర్ఎస్ఎస్ అనుబంధం : ఈ సమన్వయ సమావేశంలో తెలంగాణ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ శ్రేణు లను క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలనే దానిపై రోడ్‌మ్యాప్ రూపొందించారు. పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో నివసిస్తున్న బీహార్ ఉద్యోగులు, స్థిరపడిన నివాసితులతో నితిన్ నబీన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి రాష్ట్రాల రాజకీయ పరిణామాలు, జాతీయస్థా యిలో బీజేపీ బలోపేతానికి బీహార్ ప్రజలు అందించాల్సిన మద్దతుపై ఆయన మాట్లాడారు. మొత్తంగా, ఈ వ్యూహాత్మక సమావేశాలు తెలంగాణలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ బంధాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా రాబోయే ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. మూడు రోజుల పర్యటనలో నితిన్ నబీన్ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర నాయకత్వం ఏమేరకు అమలు చేస్తుందో చూడాల్సి ఉంది.

# హైకోర్టులో బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ ఫిర్యాదుదారుకు నోటీసులు

**హైదరాబాద్ :** బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. అనంతరం జులై 03వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. బండి భగీరథ్ పోక్సో కేసులో ఇప్పటికే అరెస్టై చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. పరీక్షల కోసం ఇటీవల వారంరోజులపాటు మధ్యంతర బెయిల్?పై విడుదల అయ్యారు. అనంతరం జూన్ 26న తిరిగి జైలుకి వెళ్లారు. మైనర్ బాలికపై లైంగిక ఆరోపణల నేపథ్యంలో పేట్ బషీరాబాద్ పోలీసులు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో



ఉంది. దర్యాప్తులో భాగంగా మొయినాబాద్‌లోని వెళ్లినప్పుడు అప్పటికే ఇతర వ్యక్తులు అనన్య హౌస్ ఫామ్?హౌస్‌కు నిందితుడిని మే నెలలోనే తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. అక్కడ నేరం జరిగిన తీరు, అసలు డిసెంబరు 31వ తేదీన ఏం జరిగింది తదితర వివరాలన్నీ భగీరథ్ నుంచి సేకరించారు. దాదాపు గంటపాటు ఫామ్ హౌస్‌లో విచారణ చేసిన పోలీసులు కొన్ని వివరాలు రాబట్టారు. క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్ ఫామ్‌హౌస్‌కు ఫామ్?హౌస్‌ను అద్దెకు తీసుకున్నారు. వారిని ఒక గదిలోకి పంపించి విచారణ పూర్తయ్యే వరకు బయటకు రావొద్దని పోలీసులు వారికి సూచించారు. డిసెంబరు 31కి మూడు రోజుల ముందు ఆ ఫామ్‌హౌస్‌ను భగీరథ్ స్నేహితు లు బుక్ చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ఆరోజు భగీరథ్, బాలికతో పాటు ఎవరెవరు ఫామ్‌హౌస్‌కి వచ్చారు అంతకుముం దు పరిణామాలు, ఆ తర్వాత ఏం జరిగిందో వివరాలన్నీ సేకరించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ అనంతరం వివరాలు రికార్డు : భగీరథ్‌తో కలిపి ఫామ్‌హౌస్‌కు మొత్తం ఏడుగురు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

# హైదరాబాద్ మణికొండలో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడులు

**మణికొండ(హైదరాబాద్) జూలై 1:**

హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని మణి కొండలో మాదకద్రవ్యాల నిరోధక విభాగానికి చెందిన 'ఈగల్ టీమ్') ఈ ( బుధవారం) ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన వ్యక్తిని హ్యాష్ ఆయిల్ (లిక్విడ్ గాంజా) విక్రయిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు మణికొ ౦డ పరిధిలోని సదరు ప్రైవేట్ హోటల్‌పై ఈగల్ టీమ్ సభ్యులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. నిందితుడి నుంచి 9 గ్రాముల లీక్విడ్ హ్యాష్ ఆయిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితుడితో పాటు



సీజ్ చేసిన హ్యాష్ ఆయిల్‌ను స్థానిక నార్సింగి పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి డ్రగ్స్ విక్రేతా లేక ఏజెంటా అనే కోణంలో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బైక్ దొంగతనాల ముఠా అరెస్ట్.. 5 ద్విచక్ర వాహనాల స్వాధీనం

**హైదరాబాద్, జులై 1:** బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు పాత నేరస్థులను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. శివరాంపల్లి పిల్లర్ నంబర్ 295 వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ దొంగతనంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సీసీటీవీ కెమెరాల ఆధారంగా దొంగలను అత్తాపూర్ పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో మహమ్మద్ షానవాజ్, మహమ్మద్ మొయిజ్ మోహియుద్దీన్ ఉన్నారు. పరారీలో ఉన్న శాస్త్రీపురానికి చెందిన నూర్, ఫర్హాన్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా జల్సాలు, చెడు వ్యసనాల కోసమే బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న వాటిలో రాయల్ ఎన్‌ఫీల్డ్, సుజుకి బర్గ్‌మన్, యాక్టివా వాహనాలు ఉన్నాయి. అరెస్ట్ అయిన వారు గతంలోనూ పలు కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# క్యూర్‌లో పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 7 చోట్ల స్థలాలు గుర్తింపు

**హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. క్యూర్? పరిధిలో స్థలాల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవం తం చేశారు. ఇప్పటివరకు 7 ప్రాంతాలను ఖరారు చేయగా మిగిలిన ప్రాంతాలకు సంబం ధించి భూమిని గుర్తించే పనిలో యంత్రాంగం చురుకుగా నిమగ్నమై ఉంది. వివాదాల్లేని భూము లను గుర్తించాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తు న్నారు. అందుబాటులో ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నారు. రెవెన్యూ అధికారుల తో సంప్రదింపులు చేసి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించడంతో పాటు సంబంధిత సిబ్బందితో సంప్రదింపులు జరుపుతూ క్షేత్రస్థాయి



పరిశీలనలు చేస్తున్నారు. అయితే కొన్ని స్థలాల విషయంలో ఇప్పటికే స్పష్టత వచ్చినట్లు తెలిసింది. ఈ వారం రోజుల్లో అన్ని నియోజక వర్గాలకు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధమయ్యే అవకాశం ఉంది. మరోవైపు క్యూర్? పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపా రు. దీనికి సంబంధించి జులై మొదటి వారంలో ఇళ్లకు సంబంధించిన బ్రోచర్?ను విడుదల చేయనున్నట్లు వెల్లడిం చారు. సచివాలయంలో సంబం ధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాల సమీపంలోనే నియోజకవర్గం యూనిట్?గా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఈ ఏడాది క్యూర్? పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రయోగాత్మకంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున నిర్మిస్తామని వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో 20 చోట్ల స్థలాలను గుర్తించామన్నారు. ప్రతి స్థలానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, నిర్మాణ నమూనాలను సిద్ధం చేస్తాం. రూ. కోట్లు విలువ చేసే భూముల్లో ఇళ్లను నిర్మిస్తున్నాం. ఆన్ డివైడెడ్ షేర్ కింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని వారి పేరున రిజిస్ట్రేషన్? చేస్తాం. రూ.కోట్లు విలువ చేసే భూముల్లో ఇళ్లను నిర్మిస్తున్నాం. అన్ డివైడెడ్ షేర్ కింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని వారి పేరున రిజిస్ట్రేషన్ చేస్తాం. .

